




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం


స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 261 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
మంగళవారం 22 ఏప్రిల్ 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# పోస్ట్ ఆఫీసుల్లో మంచి పథకాలు...

## ఉపయోగించుకుంటే మంచిదే...

పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో




ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్): పోస్టాఫీస్‌లను అంగ్లేయులు ప్రారంభించారు. వాటి వల్ల నేటికి భారతీయులు.. అది కూడా సామాన్యులు మంచి లబ్ధి పొందుతున్నారు. ఎందుకంటే.. అందులోని పథకాలు ప్రజాహితం కోసం ఏర్పాటు చేసినవి కావడంతో.. వడ్డీ సైతం మంచిగానే వస్తుంది.

### పోస్ట్ ఆఫీస్లో ఇన్నీ మంచి పథకాలా..

ఎరుపు రంగు అంటేనే డేంజర్. అలాంటి రంగుతో ఉన్న పోస్టాఫీస్‌లో మాత్రం అన్ని ప్రజల సంక్షేమం కోసం ఉన్న పథకాలే. పీపీఎఫ్, టీడీ, సుకన్య సమృద్ధి, కిసాన్ వికాస్ పత్రాలు వంటి పొదుపు పథకాలు మంచి ఎంపిక. ఇవి కేంద్ర ప్రభుత్వంతో.. అది కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్వీయ పర్యవేక్షణలో ఈ పోస్టాఫీస్‌లు నడుస్తాయి. వీటిలో పలు పథకాల వడ్డీ రేట్లు 7.1 నుంచి 8.2 శాతం వరకు వడ్డీ రేట్లను కలిగి ఉంటాయి.వీటికి పన్ను మినహాయింపు సైతం లభిస్తోంది. స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉంటుంది.ఈ నేపథ్యంలో ఎవరైనా బ్యాంక్ ఎఫ్‌డీల కంటే.. అధిక రాబడి కావాలనుకొంటే.. పోస్టాఫీస్‌లు చిన్న పొదుపు పథాకాలు మంచి ఎంపిక. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి వడ్డీరేట్‌ను నిర్ణయిస్తుంది.

### కిసాన్ వికాస్ పత్ర

**కిసాన్ వికాస్ పత్ర (కెవిపి):** కెవిపి పథకం 7.5% వడ్డీ రేటును అందిస్తుంది. కనీసం 1000 రూపాయలతో ఖాతాను తెరవవచ్చు. గరిష్ట పెట్టుబడికి పరిమితి లేదు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టిన డబ్బు 115 నెలల్లో అంటే.. (9 సంవత్సరాల 7 నెలలు) రెట్టింపు అవుతుంది.ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. మీరు రూ.1 లక్ష పెట్టుబడి పెడితే, 9.7 సంవత్సరాలలో మీకు రూ.2 లక్షలు వస్తాయి. ఈ పథకం మధ్యస్థ–కాలిక పెట్టుబడికి సురక్షితమైనది.

**ఎందుకు ఎంచుకోవాలంటే..** చిన్న పొదుపు పథకాలు పూర్తిగా సురక్షితమైనవి. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తోంది. కాబట్టి డబ్బు పోతుందనే భయం లేదు.స్టాక్ మార్కెట్ లాగా రిస్క్ ఉండదు. అవి ఎఫ్‌డిల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. ఉదాహరణకు.. సుకన్య సమృద్ధి యోజనలో 8.2% వడ్డీ బ్యాంకు ఎఫ్‌డి కంటే ఎక్కువ. ఈ ప్లాన్లు అందరికీ అందుబాటులో ఉంది. మీరు తక్కువ నగదుతో ప్రారంభించవచ్చు.

**పన్ను ప్రయోజనాలు:** పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజనలో డిపాజిట్లు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ మినహాయింపు 5 సంవత్సరాల టిడికి అందుబాటులో ఉంటుంది. దీని వల్ల పన్ను ఆదా అవుతుంది. అయితే కెవిపిపై వడ్డీ పన్ను విధించదు.

### పథకాలను పరిశీలిస్తే..

**పిపిఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్):** పిపిఎఫ్ సురక్షితమైన పెట్టుబడి పథకం. ఈ పథకం ప్రస్తుతం 7.1% వడ్డీ రేటును అందిస్తుంది. ఒక ఏడాదిలో కనీసం కనిష్టంగా రూ.500 నుంచి గరిష్టంగా రూ.1,50,000 డిపాజిట్ చేయవచ్చు. ఇది 15 ఏళ్ల కాలపరిమితి ఉంటుంది. మధ్యలో అవసమైతే కొంత నగదు అదీ కూడా ఏడేళ్ల దాటిన అనంతరం తీసుకొనే అవకాశముంది. అయితే, దీనిని 15 సంవత్సరాల తర్వాత ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి, గరిష్టంగా 50 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు.ఈ పీపీఎఫ్ ఖాతాను పోస్టాఫీసు లేదా బ్యాంకులో తెరవవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలంగా ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.

### చిన్న పొదుపు పథకాలు సురక్షితమైనవి

మంచి రాబడినిచ్చే పెట్టుబడులు. పిపిఎఫ్ 7.1%, టిడి 6.9–7.5%, సుకన్య సమృద్ధి 8.2%, కెవిపి 7.5% వడ్డీ రేటును అందిస్తుంది. ఇవి ప్రభుత్వ మద్దతుతో కూడినవి కాబట్టి ఎటువంటి ప్రమాదం లేదు. పన్ను మినహాయింపు నుండి కూడా ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రణాళికలను ఎంచుకో వచ్చు.






### టైం డిపాజిట్

**పోస్ట్ ఆఫీస్ టీడీ (టైమ్ డిపాజిట్):** పోస్ట్ ఆఫీస్ టీడీ పథకం.ఇది బ్యాంక్ ఎఫ్‌డీ లాంటిది. ఇది ప్రభుత్వ పరిధిలోనిది. టీడీ ఖాతాలను 1, 2, 3, 5 సంవత్సరాల కాలానికి తెరవవచ్చు. వడ్డీ రేటు 6.9% నుండి 7.5% వరకు ఉంటుంది. 5 సంవత్సరాల టిడి 7.5% వడ్డీని అందిస్తుంది. కనీసం రూ. 100లతో ఖాతా తెరవచ్చు.గరిష్ట పరిమితి లేదు.ఈ పథకం స్వల్పకాలిక పెట్టుబడికి మంచిది. 5 సంవత్సరాల టిడికి పన్ను మినహాయింపు కూడా లభిస్తోంది.




### సుకన్య సమృద్ధి యోజ


**సుకన్య సమృద్ధి యోజన:** సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం.ఈ పథకం 8.2% వడ్డీ రేటును అందిస్తుంది. ఇది ఇతర పథకాల కంటే ఎక్కువ. ఒక సంవత్సరంలో కనీసం రూ.250 డిపాజిట్ చేసి గరిష్టంగా రూ.1,50,000 డిపాజిట్ చేయవచ్చు. ఈ ప్రాజెక్ట్ 21 సంవత్సరాలకు ముగుస్తోంది. అయితే కుమార్తెకు 18 సంవత్సరాలు నిండి సుకన్య సమృద్ధి యోజన వివాహం జరిగితే.. ఈ ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం పిల్లల విద్య లేదా వివాహాలకు సహాయపడుతుంది. పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.




# తెదేపా నేతలపై వేధింపులకు సీఐడీని వినియోగించిన జగన్:హోం మంత్రి అనిత

తెదేపా ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోంమంత్రి అనిత అన్నారు. తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

విజయవాడ, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్): తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు.



"మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మీ లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు" అని అనిత అన్నారు. జగన్ 4 గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు.

# ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి వ్యక్తులే కారణం:మమతా బెనర్జీ

వక్ఫ్ సవరణ చట్ట వ్యతిరేక నిరసనలతో ఇటీవల ముర్షిదాబాద్ పరిస్థితులు హింసాత్మకంగా మారడానికి బయటి వ్యక్తులే కారణమని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు.



కోల్‌కతా, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్): వక్ఫ్ (సవరణ) చట్టం అమలుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్లో నిరసనలు ఉద్రిక్తంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి నుంచి వచ్చిన వ్యక్తులే కారణమని మండిపడ్డారు. బెంగాల్ సరిహద్దుల నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన కొందరు గూండాలు యువకులను రెచ్చగొట్టి ఉద్రిక్తతలకు కారణమయ్యారని ఆమె అన్నారు.

ఈ హింసాకాండ వెనుక ఉన్న కుట్రదారులను త్వరలోనే ప్రజలముందుకు తీసుకువస్తానని అన్నారు. హింసలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెరో రూ.10 లక్షలు పరిహారం ఇస్తామని ప్రకటించారు. మే నెల మొదటి వారంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తానని వెల్లడించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న బంగ్లార్ బారి పథకం కింద వారి ఇళ్లను కూడా పునర్నిమిస్తామని హామీ ఇచ్చారు. శనివారం బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ అల్లర్ల బాధితులను, మృతుల కుటుంబాలను పరామర్శించారు. వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా ఇటీవల ముర్షిదాబాద్ లో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. బెంగాల్ లోని మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. ఘర్షణల్లో ముగ్గురు మృతిచెందగా.. ఈ కేసులో ఇప్పటి వరకు 280 మందిని అరెస్టు చేశారు. అల్లర్లలో ఇళ్లు ధ్వంసం అవ్వడంతో వందలమంది నిరాశ్రయులుగా మారారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని.. వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు.



దిల్లీ, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్పాటిల్ తో భేటీ అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సీఎం భేటీకానున్నారు. మధ్యాహ్నం తర్వాత కేంద్రమంత్రులు అమితా, పీయూష్ గోయల్, అర్జున్ రామ్ మేఘ్వాల్ సీఎం సమావేశం కానున్నారు. మే 2న ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిల్షాతో చంద్రబాబు చర్చించనున్నారు. మరోవైపు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం అభ్యర్థి ఎంపికపైనా చర్చించే అవకాశం ఉంది.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్
2

# భారీ ప్రాజెక్ట్ 'మహాభారతం'..
## ఆసక్తికర విషయాలు పంచుకున్న ఆమిర్ ఖాన్


'మహాభారతం' ప్రాజెక్ట్ పనులు ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజా ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు.




'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. "మహాభారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నాను. దీని రైటింగ్కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేను" అని తెలిపారు. ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "దీని విషయంలో బాధ్యతతోపాటు భయం కూడా ఉంది. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటున్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నా" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఇక ఇప్పటికే బాలీవుడ్లో లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1870 : రష్యా విప్లవనేత లెనిన్ జననం (మరణం 1924).
- 1914 : దాదా సాహేబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, హిందీ చలనచిత్ర దర్శకుడు బి.ఆర్.చోప్రా జననం (మరణం 2008). (చిత్రంలో)
- 1936 : జాతీయ బీసీ కమిషన్ అధ్యక్షుడిగా నియమితులైన తెలుగు వ్యక్తి మకాని నారాయణరావు జననం.
- 1959 : భారత పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి జననం.
- 1970 : ఐక్యరాజ్యసమితి ధరిత్రీ దినోత్సవంగా ప్రకటించింది. మొదటి ధరిత్రీ దినోత్సవం.
- 1971 : టెన్నిస్ ఆటగాడు (స్వీడను దేశస్థుడు) నిక్లాస్ కుల్టి జననం.
- 1980 : జర్మన్ భౌతిక శాస్త్రవేత్త, ఫ్రిట్జ్ స్ట్రాస్‌మాన్ మరణం (జననం 1902).
- 1994: అమెరికా 37వ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ మరణం (జననం 1913).


లెనిన్



బి.ఆర్.చోప్రా


మకాని నారాయణరావు


దగ్గుబాటి పురంధేశ్వరి


మొదటి ధరిత్రీ దినోత్సవం


నిక్లాస్ కుల్టి


ఫ్రిట్జ్ స్ట్రాస్‌మాన్


రిచర్డ్ నిక్సన్

రిపబ్లిక్ సినిమా CINEMA

# 2026 ఆస్కార్ వివరాలు..
# ఈసారి ఏఐ చిత్రాలకు కూడా అవార్డు!

2026లో జరగనున్న ఆస్కార్ వేడుక వివరాలను అకాడమీ పంచుకుంది. వచ్చే ఏడాది మార్చి 15న ఈ వేడుక జరగనున్నట్లు వెల్లడించింది.




సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.

### ఏఐ చిత్రాలకు కూడా ఆస్కార్!

చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటుందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్ లోని డాల్బీ థియేటర్ లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీపడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది. ఇక అకాడమీ 'స్టంట్ డిజైన్' జాబితాలోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు ఇటీవల అధికారికంగా వెల్లడించిన విషయం తెలిసిందే. 2027 నుంచి విడుదల కానున్న చిత్రాలను ఈ జాబితాలో ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

రిపబ్లిక్ స్పోర్ట్స్

# మా బౌలింగ్ బాగుంది...
## బ్యాటింగే మెరుగుపడాలి: అజింక్య రహానే

తమ బౌలింగ్ బాగున్నప్పటికీ.. బ్యాటింగ్ వైఫల్యం వల్లే తాము గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి పాలయ్యామని అజింక్య రహానే అన్నాడు.



ఐపీఎల్ 2025 సీజన్లో భాగంగా సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్లో కోల్కతా నైటైడర్స్ 39 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్, కోల్కతా నైట్ రైడర్స్ ముందు 199 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో కేకేఆర్ 8 వికెట్లు నష్టపోయి 159 పరుగులకే చేతులెత్తేసింది. ఈనేపథ్యంలో మ్యాచ్ అనంతరం కోల్కతా కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ వాస్తవానికి ఇది తాము గెలవాల్సిన మ్యాచ్ అన్నారు. 'నిజానికి 199 పరుగుల లక్ష్యాన్ని మేం ఛేదిస్తాం అనుకున్నాం. మా బౌలింగ్ విభాగం బాగానే పని చేసింది. మా జట్టు ఓపెనింగ్ సరిగా లేదు. ఈ టోర్నమెంటంతా ఇలాగే ఇబ్బంది పడుతున్నాం. మేం మా తప్పుల నుంచి సాధ్యమైనంత తొందరగా నేర్చుకోవాల్సి ఉంది. అలాగే.. ఈ పిచ్ కాస్త నెమ్మదిగా ఉంది. మేం ఎప్పుడైతే బౌలింగ్కు దిగామో అప్పుడు ప్రత్యర్థి జట్టును 200 లేదా 210లోపు కట్టడి చేయాలనుకున్నాం. మేం మరింత మెరుగ్గా బ్యాటింగ్ చేసి ఉంటే బాగుండేది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో మేం తేలిపోయాం. చక్కటి ఓపెనింగ్ భాగస్వామ్యాలు కూడా నమోదు చేయలేకపోతున్నాం. మా బౌలర్ల గురించి నాకు ఏ చింతా లేదు. ప్రతి మ్యాచ్కూ వారు రాటుదేలుతున్నారు. ఫీల్డింగ్లోనూ మరింత మెరుగ్గా ఉంటే. కనీసం 15 నుంచి 20 పరుగులు ఆపి ఉండేవాళ్లం. కానీ మా సభ్యులు ఫీల్డింగ్పై చక్కగానే దృష్టిపెడుతున్నారు' అని రహానే తమ జట్టు బ్యాటింగ్ వైఫల్యాల గురించి కుండ బద్దలు కొట్టారు. 'మేం ఈ మ్యాచ్లో ఆధిపత్యం చెలాయించాం. కానీ గెలవడమే ముఖ్యం. మంచి టీమ్లకు ఈ విషయం చక్కగా తెలుస్తుంది. ఈ పొట్టి ఫార్మాట్లో చక్కటి ప్రదర్శన చేయడం సవాళ్లతో కూడుకున్నదే. మేం కొన్ని పరుగులు ఎక్కువ చేశాం కాబట్టి విజయం సాధించాం. ఈవిషయంలో మేం మావంతు పాత్ర చక్కగా పోషించాం' అని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్మనల్ అన్నాడు.

## ఇంటి చిట్కాలు

# పసుపు పొడి కంటే పచ్చి పసుపే మంచిదా, దేనిని ఎప్పుడు ఎలా వాడాలి, రెండింటిలో ఏది మంచిది

పసుపుని మనం రెగ్యులర్‌గా ఎన్నో రకాలుగా వాడతాం. ఆధ్యాత్మికంగా, ఆరోగ్య పరంగాను, మరీ చెప్పాలంటే ఆహారంలోనూ ఈ పసుపుని ఎక్కువగా వాడతాం. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పసుపు గురించి కొన్ని విషయాలు తెలుసుకోండి.

మనం సాధారణంగా ఇంట్లో వంటలకి పసుపు పొడిని వాడతాం. అదే ఆధ్యాత్మికంగా అయితే పచ్చి పసుపుని వాడతాం. అంతేకాకుండా అందాన్ని పెంచడంలోనూ పచ్చి పసుపు, పసుపు పొడులని వాడతాం. అయితే, ఇవి చూడ్డానికి వేరు మాత్రమే కాదు. పోషకాల పరంగానూ ఇందులో డిఫరెన్స్ ఉంటుంది. అసలు పసుపు పొడి, పచ్చి పసుపు.. రెండింటిలో ఉండే తేడా ఏంటి? వీటిని ఏయే సందర్భాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.



### పసుపు పొడితో లాభాలు



దీనిని సాధారణంగా మనం ఇంట్లో వాడతాం. ఇందులో ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ దాగి ఉంటాయి. కర్క్యుమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మంచి కాంపౌండ్. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల జాయింట్ పెయిన్స్ తగ్గడమే కాకుండా జీర్ణశక్తి పెరుగుతుంది. ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి గుండె ఆరోగ్యం బాగుంటుంది. బ్లడ్ సర్క్యులేషన్ బాగుంటుంది. పసుపు బ్రెయిన్ ఫంక్షన్‌ని మెరుగ్గా చేస్తుంది. నరాల సంబంధిత సమస్యలు రాకుండా చేస్తుంది. అల్జీమర్స్‌ని దూరం చేస్తుంది. ఇందులో నల్ల మిరియాలని కలిపి తీసుకుంటే బాడీకి త్వరగా అబ్జార్బ్ అవుతాయి.ఇన్సులిన్ సెన్సెటీవ్ పెరుగుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్‌ని తగ్గిస్తాయి. ఇది షుగర్ ఉన్నవారికొచ్చే సమస్యల్ని తగ్గిస్తుంది.

### పచ్చి పసుపు



పచ్చిపసుపుని మనం తాజా పసుపు కొమ్ము నుంచి తీస్తాం. ఇందులో పోషకాలు, ఎసెన్షియల్ ఆయిల్స్ మన ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. దీనిని వాడడం వల్ల గాయాలు త్వరగా మాయమవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కారణంగా ఫ్రీ రాడికల్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతాయి. దీనిని వాడడం వల్ల యవ్వనంగా ఉండొచ్చు. ఇందులోని గుణాలు స్కిన్‌ని గ్లోగా చేస్తాయి. పచ్చి పసుపుని మనం డీటాక్సీఫికేషన్, ప్యూరిఫై చేసేందుకు కూడా వాడొచ్చు. దీనిని వాడడం వల్ల బ్లడ్, లివర్ ప్యూరిఫై అయి హెల్దీగా ఉంటాయి. ఇందులోని సహజ నూనెలు కర్క్యుమిన్‌ని అబ్జార్బ్ అయ్యేలా చేస్తాయి. ఇది సాధారణ పసుపు పొడి కంటే రిజల్ట్ ఎక్కువగా ఉంటుంది. దీనిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. ఇన్సులిన్ సెన్సెటివిటీ పెరుగుతుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోని గుణాలు బ్లడ్ ప్రెజర్‌ని రెగ్యులర్ చేసి సర్క్యులేషన్‌ని పెంచుతుంది.

### పోషకాల పరంగా




పచ్చిపసుపు తాజా పసుపు కొమ్ము నుంచి తీస్తారు. కాబట్టి, ఇందులో సహజ నూనెలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఇవి కర్క్యుమిన్‌ని ఎక్కువగా అబ్జార్బ్ అయ్యేలా చేస్తాయి. ఇందులోని విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ అన్నీ కూడా నేచురల్ ఫామ్‌లోనే ఉంటాయి. పసుపు పొడిమరోవైపు పసుపు పొడిలో కర్క్యుమిన్ ఉన్నప్పటికీ సహజ నూనెలు కొద్దిగా తగ్గుతాయి. దీనికి కారణం దీనిని ఎండబెట్టి తయారుచేస్తారు. కర్క్యుమిన్పచ్చిపసుపులో పొడిపసపుతో పోలిస్తే కర్క్యుమిన్ తక్కువగా ఉంటుంది. 2 నుంచి 5 శాతం మాత్రమే ఉంటాయి. ఇక పసుపు పొడిలో కర్క్యుమిన్ ఎక్కువగా ఉంటుంది. దీనిని డీహైడ్రేట్ చేసి తయారు చేస్తారు. కాబట్టి, ఇందులో 5 నుంచి 8 శాతమే ఉంటుంది. బాడీకి పసుపు పొడితే పోలిస్తే పచ్చి పసుపు బాడీలోకి ఈజీగా అబ్జార్బ్ అవుతుంది. దీనికి కారణం ఇందులోని సహజ నూనెలు. అధ్యయనాల ప్రకారం, పసుపు పొడిలో మనం నల్ల మిరియాలని కలిపినప్పుడే అందులోని పెపెరిన్ లేదా హెల్దీ ఫ్యాట్స్ కారణంగానే త్వరగా అబ్జార్బ్ అవుతుంది.

### ఆరోగ్య ప్రయోజనాలు




రెండు కూడా సమానమైన హెల్త్ బెనిఫిట్స్‌ని కలిగి ఉంటాయి. దీనికి కారణం ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌కి వ్యతిరేకంగా పోరాడతాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమై గట్ హెల్త్ బాగుంటుంది. బ్లోటింగ్ తగ్గుతంది. వీటిని వాడడం వల్ల స్కిన్ నేచురల్‌గానే మెరుస్తుంది. మొటిమలు, గీతలు తగ్గుతాయి.

### ఎన్ని రోజులు వాడొచ్చు




1.పచ్చి పసుపు తక్కువ రోజులు వాడొచ్చు. దీనిని ఫ్రిజ్‌లో పెడితే 2, 3 వారాల పాటు వాడొచ్చు.
2.పసుపు పొడి మనకి స్టోర్ నుంచి తీసుకొస్తాం. దీనిని నెలల తరబడి వాడొచ్చు. ఇది వాడడానికి, వంటలకి, చిట్కాలకి చాలా బాగా పనిచేస్తుంది.

### ఏది ఆరోగ్యకరం



మీరు వీటితో వీలైనంత వరకూ పోషకాలను పొందాలంటే పచ్చి పసుపు చాలా మంచిది. అయితే, వీలుని బట్టి కన్వీనియెన్స్‌గా వాడాలంటే మాత్రం పసుపు పొడి బెస్ట్. ఇది చాలా ఈజీగా దొరుకుతుంది. అయితే, మన డెయిలీ లైఫ్‌లో ఈ రెండింటిని కలిపి వాడొచ్చు. ఇన్‌స్టంట్‌గా వాడాలంటే తాజా పసుపుని మనం జ్యూసెస్, టీలలో వాడొచ్చు. పసుపు పొడిని వంటలు, ఇతర విధంగా చాలా రోజుల వరకూ వాడొచ్చు.

### చర్మానికి



పసుపు వాడడం వల్ల చర్మానికి కూడా మేలు జరుగుతుంది. దీనిని వాడడం వల్ల స్కిన్ మెరుస్తుంది. మొటిమలు రావు. గాయాలు త్వరగా తగ్గుతాయి.